# చాపక్రింది నీరు

నలభై ఏళ్ళ అప్పలస్వామి వెయ్యిన్నర గాలివానలని చూసిన బిళ్ళబంట్రోతు. నట్టెండ నిప్పులు చెరుగుతున్న వేళ సబ్ మేజస్ట్రేటు దొరవారి దివ్యసముఖంలో చేతులుకట్టుకుని 'చిత్తంబాబూ' అని మనవిచేసుకుంటున్న అప్పలస్వామి— మనస్సులో మీసాలు మెలివేసుకుంటూ అతితారస్థాయిలో 'పిల్లకాకి కేమి తెలుసు ఉండేలుదెబ్బ' అని సంభాషించుకుంటున్నాడు. మేజస్ట్రేటు కామరాజు, గదిలో విచ్చలవిడిగా తిరగవలసిన గాలినీ, గోడమీదనుంచి సణుగుతున్న గడియారాన్నికూడా గడగడలాడించే గొంతుకతో 'ఇకమీదట ఇలాంటి తెలివితక్కువపనులు జరిగితే సహించేది లేదు' అని చెప్పబోతూ ఎవరో కొట్టినట్టు దిగ్గునలేచి ఆ దూకుడుతో ముందు-వెనకనున్న కుర్చీనీ, ముందున్న అప్పలస్వామినీ పడ త్రోసి ఆ ఆసామీ శరీరాన్ని ఊపిరాడనీయనంత పచమంగా నలిపి, రక్కి చేతులు దులుపుకున్నాడు. అప్పలస్వామి తన మొఖంమీద చెమటనీ, జరిగిన గల్లంతునీ ఒక్కసారే తుడిచేసుకుని 'బాబూ! సంజకడ దర్శనంచేసుకుని మనవిచేసుకుంటాను' అని నిష్క్రమించేడు.

కామరాజు సబ్ మేజస్ట్రేట్ అయినదగ్గర్నుంచీ వారి జాక్షులందూ, వైవాహికములందూ వల్లమాలినంత కోపాన్ని చూపెడుతున్నాడు. అగ్నిపర్వతాలు ఎందుకు లోలోపల కుములుతాయో అప్పలస్వామికి సమగ్రంగా తెలుసు. అందు

చేతే అంతకు మూలకారణం అయేడు. కామరాజు పుణ్యానికి పోకపోబట్టి తాను పాపాన్ని ఒడికట్టుకున్నాడు.

అయిదు నిమిషాలక్రిందట కామరాజు ఆఫీసు చేసుకుంటూ ఉంటే ఒకానొక పూరించిన గాలిబుంగ, తీర్చిదిద్దిన నల్లరాతి బొమ్మ, సానపట్టిన సూరకత్తి, అయిదు పువ్వులా విసిరే ఆరో-మరో పువ్వూ, బెదురుచూపులతో తేలిపోయే అడుగులతో గద్గదస్వరంతో లోపల ప్రవేశించి 'బాబూ! అన్యాయం జరిగిపోతున్నాది. పొయ్యికిందికీ పొయ్యిమీదకీ లేవు. కటాక్షించాలి!' అని వాపోయింది. బోనులోతప్ప ముఖాముఖిని ఆడవాసన సహించలేని కామరాజు అసలు సమస్యని విచారించకుండా అందుబాటులోవున్న కాగితాల మీద బరువునిమిత్తం ఉపయోగపడే గాజుదిమ్మని చేతపట్టి పిడికిలితో దాన్ని పిండేందుకు అప్రయత్నంగా ప్రయత్నించి ఎదురుగుండాఉన్న జవరాలిని తేరిపార చూసి అనుకోకుండా చేతిలోని బరువుని సత్తువపూరా విసరికొట్టేడు. తేరిబారి చూడడంలో ఏం జ్ఞాపకమొచ్చిందోగాని దెబ్బ మా కసిగా తగిలేందుకు తగినంతపిచ్చిసత్తువ చేతికి వచ్చింది.

దెబ్బతిన్న లేడి మూర్ఛపడినంత బెదరి ప్రాణాలు పిడికిట పట్టుకుని ఒక్క తృటికాలంలోనే పైకిపోయే త్రోవకోసం గదంతా నృత్యంచేసింది. ఆ తృటిలోనే మానవశరీరం యొక్క సొగసులన్నీ గదిలో ఒలికేయి. వసంతకాలపు వృక్ష సంపద, శారదరాత్రుల వెన్నెలసిరులు, ఒంటరితనం మొస్తరుగా అమాయకంగా కొరడుబారేటంత శీతలంగా గదినిండా

వర్షించేయి. ఆవరదలో కామరాజు కొట్టుకొనిపోకుండా అతడి ముందున్న మేజాబల్ల ఆనకట్ట అవడం అతడి దురదృష్టం. అందుకే అయిదునిమిషాల తరవాత అప్పలస్వామికి ఆ అవస్థ పట్టింది.

మూడేళ్ళక్రిందట కామరాజు కలెక్టరాఫీసులో సాదా గుమాస్తా. లక్షణంగా పరీక్షలుపాసయి బుద్ధిగా పనిపాట్లు చేసుకొంటూ సవినయంగా బంధుమిత్రులలో తిరుగుతూ పనికొచ్చే దరిద్రుడై బతుకుతూ ఉండేవాడు. వేలు విడిచిన మేనమామ తాసీల్దారుగా వెలిగిపోతూవుంటే కామరాజు ఒకప్రక్క తనఉద్యోగంచూసుకొంటూ, మేనమామ ఆఫీసుకి పడినంత గుమాస్తాపని జీతం భత్యం అడక్కుండా ఇరవై నాలుగు గంటలూ చేసి పెడుతూ ఉండేవాడు. ఇంట్లో నాలుకగా మసలేవాడు. వచ్చీపోయే పెద్ద మనుష్యులు కామరాజుని అంత ప్రయోజకుడిగా తయారుచేస్తున్నందుకు మేనమామని వేనోళ్ళ పొగిడేవారు.

కామరాజుబావ చెప్పిన పాఠాలవల్ల తాసీల్దారుగారి పెద్దకూతురు స్కూలుఫైనలు పాసయింది కామరాజు బాబు రెప్పవాల్చకుండా ఉండబట్టి ఇంట్లో పోయిన వెండి సామాను మళ్ళా దొరికింది. కామరాజు తండ్రి ఉపచారాలు చేయబట్టి మంచంపట్టినవాళ్ళు లేచి తిరుగుతున్నారు. కామరాజుగారు కోప్పడతారేమోనని ఇంట్లో పనిమనుష్యులు కుక్కినపేనులలా చెప్పుచేతలలో ఉన్నారు. కామరాజుగారు కోప్పడబట్టే సంగీతం మేష్టరు రాజీనామా పెట్టి సెలవు

పుచ్చుకొన్నాడు. కామరాజే లేకపోతే తాసీల్దారుగారు గుండెమీద చెయ్యివేసుకుని నిద్రపోగలడా?

కామరాజుమీద ఆయింటిల్లిపాదీ గంపెడాశలు పెట్టుకున్నారు. ఆవచ్చే మాఘమాసంలో వాళ్ళపెద్దమ్మాయిని, అప్పటికి ఢిల్లీకాపురస్తులున్నూ – కేంద్ర ప్రభుత్వపు ఉన్నత స్థానాలలోని ఒకానొకదానిని అలంకరించినటువంటిన్నీ — మహారాజశ్రీ రావుబహదూరు ఎన్. యస్. శర్మగారి జ్యేష్ఠ పుత్రుడు రామారావుకి ఇచ్చి వివాహంచేయడానికి పెద్దలు నిశ్చయించేరు. కామరాజుదగ్గరఉండి పెళ్ళిపనులుచేయిస్తే కయ్యానికి దువ్వడానికి వియ్యాలవారికాళ్ళు కదలవు. అయితే ఒక్కొక్కరోజూ వెళ్ళిపోతూ శుభలేఖలుఅచ్చువేయించవలసిన రోజు ఇంకోవారంరోజు లుండనగా ఇవాళ కామరాజు మంచానపడ్డాడు.

కామరాజు అనారోగ్యకారణాలు కారణంఅవడం వల్లకాకపోయినా పెళ్లికొడుకు సీమవెళ్లి చదువు పూర్తిచేసుకుంటాననకారణంవల్లా లోపాయికారీగా ఇంతకన్నామంచి సంబంధం, ఇంతకన్నా మంచికట్నంతో ఎదురుపడడంవల్లా పెళ్లికాస్తా ఆగిపోయింది. తాసీల్దారుగారి ఇంటిల్లిపాదీ పుట్టెడు దిగులుతో ఉంటే కామరాజు ఎలాగున్నాడో చూడడానికి ఎలావస్తారు. కామరాజే పత్యంతిని తాసిల్దారుగారిని పరామర్శించేడు.

ఆయన ఈ పెద్దస్థితుల్లో ఉన్నవాళ్ళ పోయీాకాలపు బుద్ధులమీద అనర్గళంగా ఉపన్యాసమిచ్చి తన కూతుర్ని

వారాలు చేసుకుని బ్రతికే వాడికైనా ఇస్తాను గాని ఆఫీసర్ల కొడుకులకి ఇవ్వనన్నారు. అలాగైతే తన కెందుకు ఆపిల్లనివ్వ కూడదని కామరాజు ప్రశ్నించేడు. తాసీల్దారుగారు ఏదో మాటవరసకి అన్నారు గానీ కామరాజుకి ఊరా? పేరా? ఉప్పా? పత్రా? ఆస్తి ఏముందని చూసి ఇస్తారు, గౌరవనీయమైన స్థానాన్ని 'అలంకరిస్తున్నాడు కనుకనా? సమానవియ్యం సమాన కయ్యం అన్నారన్నారు పెద్దలు. తాసీల్దారుగారితండ్రి నీళ్ళ బిందెలు మోసి కొడుకుని ఇంతవాడిని చేశారు. నిజమేగానీ, నేటికికూడా కామరాజు నాన్న పౌరోహిత్యం చేస్తున్నాడు.

కామరాజు మరి తాసీల్దారుగారి గుమ్మం తొక్కలేదు. పెద్దమ్మాయి ఇంటకులో చేరింది. వెండిసామానుల లెక్క సవ్యంగానే ఉంది. ఎవరూ గుండెలం వేసుకుని మంచాన పడ లేదు. పనిమనుష్యులు సజావుగానే పనిచేస్తున్నారు. కొత్త సంగీతం మేష్టరు కొత్తసంగీతం చెపుతున్నాడు. అమ్మాయి తన మొగుణ్ని తనే వెతుక్కుంటుందని నిశ్చింతగా రాత్రుళ్ళు గుర్రుపెట్టి మరీ నిద్రపోతున్నారు కామరాజు లేనికొరత రోజున్నరలో మాసిపోయింది.

మూడేళ్ళలో కామరాజు పాములని దాటుకొంటూ గబగబా నిచ్చెనలు ఎక్కేసి అష్టాలూ చెమ్మాలూ తక్కువ కాకుండా పండిపోయి సబ్ మేజిస్ట్రేటు అయ్యేడు. రెండుచేతులా అధికారం, ఊరినిండా పలుకుబడీ సంపాదించి మధ్యాహ్నసూర్యుడిలా వెలిగిపోతున్నాడు. లోగడ తాసీల్దారుగారి ఇంట్లో తన్ను చూసి తలలూపిన పెద్దలు ఈనాడు తనదగ్గర

కొచ్చి ఆనాడే తనస్థితిలోకి వస్తాడని తాను అభిప్రాయపడి నట్లు తెలియజేశారు. ఒకానొక ఎండ చల్లబడ్డ సాయంత్రం మంచి ఘాజిమనులోకి వచ్చినందుకుగాను మేనల్లుడిని అభినందించడానికి వచ్చిన తాసీల్దారుగారు కనకాభరణాలతోకూడు కున్న తమజ్యేష్ఠకన్యకను చెప్పబోయి కామరాజుతోకని తొక్కేరు. అనాటినుండీ వారిజాతులందూ, వైవాహికము లందూ కామరాజుకి వశ్యమంట.

ఇంట్లో ఎదురుగుండా ఆడపురుగు కనిపించకూడదు. తల్లితప్పమరెవరూ పట్టించకూడదు. మాఅమ్మాయిని చేసు కుంటారా అని అడగ కూడదు. రాజముద్ర జారీచేసిన ఆర్డర్లు జారీచేశారు; నలభై వేళ్ళ బిళ్ళబంట్రోతు అప్పల స్వామితప్పించి పిపీలికాది బ్రహ్మ పర్యంతం ఆ ఆజ్ఞలని శిర సావహించారు.

ఒకనాడు బజారునుంచి తెచ్చిన కూరలని ఇంట్లో అప్ప చెప్పుతున్న అప్పలస్వామినిచూసి కామరాజుతండ్రి నిట్టూర్చి 'ఒశేయ్! మా వాడో ఇంటివా డవడ్రా' అని కుమిలి పోయాడు. అప్పలస్వామి ఆలోచించి ఆలోచించి 'అంతా ఆ భగవంతుడి దయ' అన్నాడు. అతగాడిఆలోచన అయిదు నిముషాలక్రిందటి సంఘటనకి. కారణం

సంజెకడ అప్పలస్వామి దొరగారి దర్శనం చేసుకో లేదు. ఒక చిమ్మచీకటికమ్మిన పాకలో సానబట్టిన కత్తిని ఓదారుస్తున్నాడు. ఆకారంలేని చెయ్యి అతడి మొగం మీది రక్కుళ్ళని తడిమింది.

27/6/98

—౦—

## మా ఇతర ప్రచురణలు

| | |
|---|---|
| కోనంగి | బాపిరాజు |
| శ్రీ కాంత | శరత్ |
| ఊరు ఊరుకుంది | ఆరుద్ర |
| పంచశీల | పొట్లూరి |

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ...కథలు...
విభాగ సంఖ్య ...6-19...